ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికి ప్రభుత్వం హామీలు అమలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
2. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లో రేపటి నుంచి నులి పురుగుల నివారణ మాత్రలు అందజేస్తారు.
3. సింగరేణిలో కొత్తగనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, సంస్థలో మరో 5 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు
4. కృష్ణా నది ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో రాష్ట్రంలోని జలాశయాలు నిండు కుండల్లా ఉన్నాయి. వాతావరణ శాఖ 8 జిల్లాల్లో ఆరెంజ్, 23 జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

-------------------

**భట్టి**

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని ఒక ఎకరానికి కూడా నీరు అందించలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేసిందనన్నారు. అతి తక్కువ ఖర్చుతో వేలాది ఎకరాలకు నీరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ రోజు ఖమ్మం జిల్లాలో చెప్పారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో 630 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జవహార్ ఎత్తిపోతల పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాము అదికారానికి

వచ్చే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయినప్పటికి ఎన్నికల హామీలను అమలు చేస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి. ఆంధ్రప్రదేశ్ అధీనంలోని 2 లక్షల ఎకరాలను స్వాధీనం చేస్తే తెలంగాణ అబివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలచిన బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకాటి శ్రీహరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**--------- బైట్ భట్టి విక్రమార్క ----------**

**పీటీసీ - ఖమ్మం**

-------------------------

**ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ముంపు ప్రాంతాలను ఈ సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. అమీర్ పెట, బల్కంపేట తదితర ప్రాంతాలను సందర్శించిన ఆయన వరద పరిస్థితులను, తీసుకుంటున్న సహాయ చర్యల గురించి హైడ్రా కమిషనర్ ను, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**డెస్క్**

----------------------

**నులిపురుగు మాత్రలు**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో రేపటి నుంచి నులిపరుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తారు. చిన్నారుల పేగుల్లో ఉండే

నులిపురుగులను నివారించి, రక్త హీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంపొందిం చేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

**PN**

---------------------

**సింగరేణి గనులు**

సింగరేణిలో కొత్తగనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. సింగరేణిలో మరో 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని తీర్మానించినట్లు ఆయన చెప్పారు. ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా మందమర్రిలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు వెంకటస్వామి తెలిపారు.

**పీటీసీ....మంచిర్యాల**

---------------------------

**వివేక్**

పోలింగ్ ప్రక్రియలో అవకతవకలు నివారించేందుకు ఈవీఎంలకు బదులు బ్యాలెట్ పత్రాలు ఉపయోగించాలన్న కాంగ్రెస్ పార్టీ డిమాండ్ ను బీజేపీ తప్పు పట్టడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పోలింగ్ సమయంలో ఈవీఎంలు హ్యాక్ అవుతున్న సంఘటనల నేపథ్యంలో బ్యాలెట్ పద్ధతిని తీసుకురావాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కోరారని ఆయన గుర్తు చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో ఆయన ఈ రోజు విలేకరులతో మాట్లాడుతూ...రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

**పీటీసీ - మంచిర్యాల**

-------------------------

**బీజేపీ**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓటమి భయంతోనే ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. అక్రమ ఓట్ల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఈ రోజు బీజేపీలో చేరిన సందర్భంగా రామచంగర్ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలో బీజేపీకి ఓట్లు శూన్యం అని వ్యాఖ్యానించిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అదే పరిస్థితిలో ఉందని అన్నారు. కాగా మాజీ సభ్యులను చేర్చుకోవడం ద్వారా బలపడతామని బీజేపీ భ్రమపడుతోందని బీఆర్ఎస్ నేత, శాసన సభ్యుడు జగదీష్ రెడ్డి అన్నారు.

**డెస్క్**

-------------------------

**పీసీసీ**

హైదరాబాద్ జూబ్లిహిల్స్ శాసన సభ స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే తమ పార్టీ అభ్యర్థిని ప్రకటిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సిట్టింగ్ సభ్యుడు మరణిస్తే సంబంధిత కుటుంబ సభ్యులకు అవకాశం ఇచ్చే సంప్రదాయానికి బీఆర్ఎస్ పార్టీ తిలోదకాలు ఇచ్చిందని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో అన్నారు.

**డెస్క్**

--------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**--------------------------**

**ఇందిరమ్మ ఇళ్లు**

జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పనుల ప్రగతిని బట్టి ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. తమ ఖాతాల్లో నగదు జమ అయిన సమాచారం కోసం చాలా మంది లబ్ధిదారులు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారన,ఆ శ్రమను నివారించేందుకు ప్రభుత్వం ఆన్ లైన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు, సందేహాలు నివృత్తి చేయడానికి 040-29390057 నంబర్ తో టోల్ ఫ్రీ సదుపాయాన్ని కల్పించిందని ఆయన చెప్పారు.

**పీటీసీ...జనగామ**

-------------------------

**రేషన్ కార్డులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ రోజు ప్రారంభించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారందరికి వీటిని అందజేస్తామని ఆయన చెప్పారు. రేషన్ కార్డు పేదవారికి ఆత్మ గౌరవానికి ప్రతీకని, ముఖ్యమైన అధికారిక పత్రమని ఆయన అన్నారు.

**పీటీసీ –రాజన్న సిరిసిల్ల**

------------------------

**నల్గొండ – సోలార్ విద్యుత్తు**

సూర్యాపేట సమీకృత జిల్లా అధికారులు కార్యాలయ భవన సముదాయానికి సౌర విద్యుత్తును ఏర్పాటు చేయడం ద్వారా రోజుకు 372 కిలో వాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చెప్పారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ నుంచి రాష్ట్ర సచివాలయం

వరకు సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ విధాన నిర్ణయం మేరకు వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన తమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో చెప్పారు.

**నల్గొండ - పీటీసీ**

-----------------------

**కేంద్ర పథకం**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు ప్రజలకు ఎంతో ఉపకరిస్తున్నాయని హర్షం వ్యక్తమవుతోంది. దీనిపై మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పల్లె సందీప్ ఆకాశవాణితో మాట్లాడుతూ....

**-------- బైట్ ----------**

**పీటీసీ – మహబూబాబాద్**

----------------------------

**జలాశయాలు..వరద**

కృష్ణానది ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటితో రాష్ట్రంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. అదనపు జలాలను దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి దాదాపు 60 వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండడంతో నాగార్జున సాగర్ గరిష్ఠ నీటి మట్టం 590 అడుగులకు చేరింది. చేరుతున్న నీటికి అనుగుణంగా నీటిని దిగువకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి తో పాటు కుడి ఎడమ కాలువలకు సాగు నీటిని విడుదల చేస్తున్నారు.

**పీటీసీ – నల్గొండ**

----------------------

**ఎస్సారెస్పీకి వరద**

శ్రీరామసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా కడపటి సమాచాం అందే సమయానికి 1078.80 అడుగులుగా

నమోదైంది. కాకతీయ, వరద, లక్ష్మి,సరస్వతి కాలువలు; అలీసాగర్,గుత్ప ఎత్తిపోతలు, మిషన్ భగీరథ ద్వారా దాదాపు 8 వేల 3 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు

**పిటిసీ, మంచిర్యాల**

---------------------

**హిమాయత్ సాగర్**

హైదరాబాద్ శివారులోని హిమాయత్ సాగర్ కు వరదనీరు పెద్ద ఎత్తున చేరుతుండడంతో నాలుగు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు ప్రవహించడంతో రాజేంద్రనగర్-హిమాయత్ సాగర్ మధ్య సర్వీస్ రోడ్డుపై రాకపోకలను నిలిపివేశారు

**డెస్క్**

----------------------

**వాతావరణం**

రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. రహదారులు నీటితో నిండి ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంగి. ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావొద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్, 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్. సంగారెడ్డి, వికారాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, నాగర్ కర్నూల్, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎల్లో హెచ్చరికను జారీ చేసింది.

**డెస్క్**

-----------------------

**రైతు బీమా**

నిర్మల్ జిల్లాలో 2025-26 సంవత్సరానికి అర్హులైన కొత్త రైతులు రైతు బీమా పథకం కోసం పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

**పీటీసీ – నిర్మల్**

------------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------------------